

## అక్షర క్షేత్రానికి మహర్దశ

- భక్తుల సౌకర్యార్థం మాస్టర్ ప్లాన్ అమలు...
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన
- అమ్మవారి సన్నిధిలో సీఎం దంపతుల పూజలు


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 7 ఏప్రిల్ 2026 | ■ 10 పేజీలు


■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**తెలంగాణ గడ్డపై అణచివేతకు కాలం చెల్లింది.. పోరాటాల పురిటిగడ్డ ఆదిలాబాద్ అభివృద్ధికి కొత్త జవజీవాలు పోస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆయన పాల్గొన్నారు. గత పదేళ్ల 'రాక్షస పాలన'ను అంతం చేసి, సామాన్యుడి రాజ్యాన్ని స్థాపించామని, 2030లోనూ మళ్ళీ కాంగ్రెస్ జెండానే ఎగురుతుందని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.** ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణ, బాసర ఆలయ సమగ్ర అభివృద్ధి, ఎయిర్‌పోర్ట్ నిర్మాణం వంటి కీలక హామీలతో జిల్లా ముఖచిత్రాన్ని మారుస్తామని భరోసా ఇచ్చారు. దక్షిణ భారతాన ఏకైక జ్ఞాన క్షేత్రమైన బాసర సరస్వతీ నిలయం ఇకపై అంతర్జాతీయ స్థాయిలో వెలుగొందనుంది. సీఎం రేవంత్ రెడ్డి బాసరలో పర్యటించి, రూ.225 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న ఆలయ సమగ్ర అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి, తన మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. కేవలం ఆధ్యాత్మికాభివృద్ధే కాకుండా, విద్యారంగంలోనూ విప్లవాత్మక మార్పుల కోసం రూ.200 కోట్లతో ముధోల్‌లో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్' నిర్మాణానికి సీఎం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

- గడీల పాలన పారద్రోలి ప్రజా గమ్యం వైపు అడుగులు!
- రూ. 1238 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన
- జూన్ 2న ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ పనులకు శిలాఫలకం
- త్వరలోనే పారిశ్రామిక వాడ, యూనివర్సిటీ ఏర్పాటు
- బాసర క్షేత్రానికి రూ. 225 కోట్లు..
- దేశంలోనే అత్యుత్తమ ఆలయంగా తీర్చిదిద్దేలా ప్రణాళిక
- మేము సేవకులం: మేము పాలకులు కాదు
- ప్రజల కష్టాలు తెలిసిన సేవకులం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.
- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పనులు మళ్లీ ప్రారంభం
- రైతులకు సాగునీటి కష్టాల నుంచి విముక్తి
- రాబోయే ఎన్నికల్లో 100 పైగా సీట్లతో మళ్లీ అధికారంలోకి వస్తాం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలని
- ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- ప్రతీ విద్యార్థికి పౌష్టికాహారం
- కోటి మందిని కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం



# మళ్లీ వస్తా.. నిధులు ఇస్తా..!

# అభివృద్ధి బాటలో ఆదిలాబాద్

10

### ఉమ్మడి జిల్లాలో ఘనంగా
## బీజేపీ ఆవిర్భా దినోత్సవం





7

## మంచిర్యాల జిల్లాపై సీఎం వరాల జల్లు

- గూడెం ఆలయం అభివృద్ధికి చర్యలు
- ప్రాణహిత-చేవేళ్ల పనులకు త్వరలో శ్రీకారం
- పిప్రి సభ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీల వర్షం..

### ప్రతీ ఒక్కరు ఆరోగ్య
## చిట్కాలు పాటించాలి

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత





### గాలి వాన బీభత్సం
## రైతులకు పంట కోత కష్టాలు

- పంట కోతకు దొరకని కూలీలు
- అకాల వర్షాలతో ఆందోళనలో రైతులు






# అక్షర క్షేత్రానికి మహర్దశ

## రూ. 225 కోట్ల వ్యయంతో బాసర క్షేత్రం సర్వాంగ సుందరీకరణ

దక్షిణ భారతాన ఏకైక జ్ఞాన క్షేత్రమైన బాసర సరస్వతీ నిలయం ఇకపై అంతర్జాతీయ స్థాయిలో వెలుగొందనుంది. సోమవారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బాసరలో పర్యటించి, రూ.225 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న ఆలయ సమగ్ర అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి, తన మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. కేవలం ఆధ్యాత్మికాభివృద్ధే కాకుండా, విద్యారంగంలోనూ విప్లవాత్మక మార్పుల కోసం రూ.200 కోట్లతో ముధోల్‌లో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్' నిర్మాణానికి సీఎం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

- భక్తుల సౌకర్యార్థం మాస్టర్ ప్లాన్ అమలు...
- రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన
- విద్యా హబ్‌గా జిల్లాను మార్చే లక్ష్యం
- అమ్మవారి సన్నిధిలో సీఎం దంపతుల పూజలు
- వేద పండితుల ఆశీర్వచనాలు
- నిర్మల్ జిల్లా చరిత్రను చాటిచెప్పే 'కాఫీ టేబుల్ బుక్' ఆవిష్కరణ
- సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు
- సీఎంకు నిర్మల్ కొయ్యబొమ్మలు, పెయింటింగ్స్ జ్ఞాపికలుగా అందజేసిన కలెక్టర్ అభిలాష అభినవ్.
- పర్యటనలో పాల్గొన్న ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ మరియు ఉన్నతాధికారులు



**ముథోల్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలోని బాసరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం పర్యటించి, శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.225 కోట్ల వ్యయంతో అమలు చేయనున్న సమగ్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌కు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా బాసరకు చేరుకోగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ ః ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు (జిల్లా ఇన్చార్జి మంత్రి), దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎస్పీ జానకి షర్మిల తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సమీపంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు సమర్పించారు. దేవాలయ సమీపంలో రూ.225 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించిన ముఖ్యమంత్రి, అదనంగా రూ.200 కోట్లతో ముథోల్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కూడా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన 'కాఫీ టేబుల్ బుక్'ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఇందులోని అంశాలను కలెక్టర్ వివరిస్తూ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రులకు నిర్మల్‌కు ప్రసిద్ధిగాంచిన కొయ్య బొమ్మలు, పెయింటింగ్స్‌ను జ్ఞాపికలుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, బైంసా మున్సిపల్ చైర్మన్లు అప్పాల కావ్య, దత్తాత్రి, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







## జ్ఞాన భూమిలో అక్షర శ్రీకారం!

### సీఎం మనవడికి అక్షరాభ్యాసం

"సీఎం రేవంత్ రెడ్డి తన మనవడికి బాసర సరస్వతీ అమ్మవారి చెంత అక్షరాభ్యాసం చేయించడం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తుడి హోదాలో సామాన్యుడిలా అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు." దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో సోమవారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి మనుమడుకి అక్షరాభ్యాసం చేయించారు. హైదరాబాదు నుండి సీఎం ప్రతి హెలికాప్టర్లులో కుటుంబ సభ్యులతో కలిసి బాసరకు వచ్చారు. ఆలయం మండపంలో తన మనవడికి సీఎం దంపతులు, కూతురు, అల్లుడుతో కలిసి అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు సీఎం కుటుంబ సభ్యులను సన్మానించి, తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీ నగేష్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ,ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ కొమరయ్య, ఎమ్మెల్యే లు బోజ్జు పటేల్, మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ , మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, నారాయణరావు పటేల్, తదితరులు పాల్గొన్నారు.





## గంజాయి పట్టివేత... ఇద్దరి రిమాండ్

**బెజ్జూర్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్న కేసులో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్లు కౌటాల సీఐ సంతోష్ కుమార్ సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బెజ్జూరు మండలంలోని సలుగుపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఆదివారం తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని విచారించి తనిఖీలు చేపట్టగా, వారి వద్ద 3.60 కిలోల గంజాయి లభ్యం కావడంతో అదుపులో తీసుకున్నామని వివరించారు. మంచిర్యాల జిల్లా గద్దె రాగడికి చెందిన తోకల తిరుపతి, చెన్నూరు కు చెందిన పైడిపల్లి రాజ్ కుమార్ అనే వ్యక్తులు మహారాష్ట్ర నుంచి గంజాయి తీసుకువచ్చి మంచిర్యాలలో ప్యాకెట్లుగా తయారుచేసి విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారని పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణా వ్యవహారంలో తగరపు రాజు అనే వ్యక్తి సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతో పట్టుపడ్డ గంజాయి విలువ 90000 ఉంటుందని, వారి వద్ద నుంచి ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్లు స్వాధీనం పరుచుకుని సీజ్ చేసి రిమాండ్ పంపించామని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నామని గంజాయి సరఫరా వెనుక ఎవరు ఉన్నారనేది పూర్తిస్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజ్జూర్ ఎస్ఐ సర్తాజ్ పాష ఉన్నారు.

## భూ వివాదంలో మహిళ ఆత్మహత్యాయత్నం



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**

తన చిన్న మామయ్య తో భూ వివాదం కారణంగా ఓ మహిళ ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన సోమవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ మండలంలోని రాజుర గ్రామానికి చెందిన బొట్టుపల్లి మనీషా భూ వాటా కోసం గ్రామంలో పంచాయతీ పెట్టారు. తమకు వారసత్వంఇవ్వాలని భూమి తమకు ఇవ్వాలని మామను పంచాయతీలో కోరగా. అతను నిరాకరించడంతో మనస్తాపానికి గురై.. పురుగుల మందు తాగి మనీషా ఆత్మహత్యకు పాల్పడింది. స్థానిక కుటుంబ సభ్యులు గమనించి ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## సిఎం పర్యటనకు మూడంచెల భద్రత

**- ఇబ్బందులు పడ్డ భక్తులు, నాయకులు, మీడియా ప్రతినిధులు**

**ముథోల్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**

బాసర పర్యటన కు సోమవారం వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి పర్యటనకు పోలిసులు ఏర్పాటు చేసిన మూడంచెల భద్రత తో భక్తులు, నాయకులు, మీడియా కు ఇబ్బందులు తప్పలేదు. బాసర ఆలయ పునర్నిర్మాణం భూమి పూజ,మనమడి అక్షరాభ్యాసం కార్యక్రమం లో సిఎం పాల్గొనడంతో జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో పోలీసులు ఆలయం పరిసరాలతో పాటు, గోదావరి నది, రైల్వే స్టేషన్,బాసర గ్రామంలో ఎక్కడికక్కడ పోలీసుల బందోబస్తు చెప్పట్టారు. అక్కడక్కడ భారీ గేట్లను ఏర్పాటు చేశారు. ఆలయం కు సీఎం రాకన్నా ముందు నుంచి భక్తులను ఆలయంలోకి పోలిసులు అనుమతించలేదు. దీంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. తమ సమస్యలపై వినతిపత్రానికి ఇవ్వడానికి వచ్చిన ఆశా కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ చేసి ముథోల్ పోలిస్ స్టేషన్కు తరలించారు. అయితే సీఎంను చూడడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్మల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో బాసరకు చేరుకున్నారు. అయితే చాలామంది ముఖ్య నాయకుల కు సైతం ఆలయం బయట,లోపల గాని అనుమతించలేదు. దీంతో తమ పార్టీ నాయకుడు వచ్చిన తాము దగ్గరగా చూసే అవకాశం లేకపోవడంపై నాయకులు పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది ముఖ్య నాయకులు ఎమ్మెల్యేల చొరవతో ఆలయ పునర్నిర్మాణం భూమి పూజ వరకు వెళ్లగలిగారు. సీఎం మనమడి అక్షరాభ్యాసం కార్యక్రమం వ్యక్తిగత కావటంతో పోలీసుల ఆంక్షలు విధించారని పలువురు పేర్కొంన్నారు. అయితే ఆలయ పునర్నిర్మాణం కార్యక్రమం అధికారికంగా అయినప్పటికీ మీడియాను అనుమతించకపోవడంపై భిన్నాభిప్రాయలు వ్యక్తం అయ్యాయి. కనీసం మీడియా ప్రతినిధులు ఆలయ పరిసరాల్లో కూడా వెళ్లకుండా పోలీసులు నిరోధించడంపై పలువురు జర్నలిస్టుల అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీసుల ఆంక్షల తో జర్నలిస్టులు టీవీలు, ప్రత్యేక ప్రసారాల పై ఆధారపడి సీఎం బాసర పర్యటన వార్తలు కవర్ చేయాల్సిన పరిస్థితి నీ ఎదుర్కొన్నారు. ఏది ఏమైనా భద్రత పేరిట పోలిసులు కఠినంగా ఆంక్షలు విధించటంపై త్రీవ అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ డేవిడ్**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణిల వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి త్వరగా పరిష్కరిం చాలని అదనపు కల్టెర్ డేవిడ్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావా ణి కార్యక్రమానికి ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్ట ర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన తరువాత పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించా రు. కాగజ్నగర్ పట్టణానికి చెందిన సునంద తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మం డలం చోర్పల్లి గ్రామానికి చెందిన విజయ తన భర్త మరణించినందున వితంతు పెన్షన్ మంజూరు చేయాలని, రెబ్బెన మండలం వం కులం గ్రామానికి చెందిన శంకర్ తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. రెబ్బెన మండలం గోలేటికి చెందిన రోహి దాస్ తనకు వ్యవసాయ భూమిలో ఒపెన్ కాస్టులో ముంపునకు గురవుతున్నందున నష్టపరిహారం చెల్లించా లని కోరారు. తిర్యాణి మండలం గంభీరావు పేట గ్రామానికి చెంది న చిన్నమ్మ తన పట్టా భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగిం చాలని దరఖాస్తు చేసుకున్నారు. రెబ్బెన మండలం నారాయణపూర్కు చెందిన అరుణ, కౌటాల మండలం గురుడుపేట గ్రామానికి చెందిన లక్ష్మి తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సం.. రైతులకు పంట కోత కష్టాలు!

**కుభీర్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**

మండలంలో గాలి వాన బీభత్సానికి చేతికి వచ్చిన మొక్కజొన్న పంట నేలకొరగడంతో కోతకు కష్టనష్టాలు పడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేలకొరిగిన పంట చేనును కోత కూలీలకు చూపిస్తే ఎకరానికి రూ.4500 నుంచి రూ.5000 వరకు అంటున్నారని రైతులు వాపోతున్నారు. బీభత్సానికి ముందు ఎకరానికి రూ.3000 నుంచి రూ.3500 కోతకు కోశారు. అలాంటిది ఏకంగా ఎకరానికి రూ.1000 నుండి రూ.1500 ఎక్కువ అడిగిన కూలీలు దొరకడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇతర గ్రామాల నుంచి వచ్చే కూలీలకు ఆటో చార్జీలు సైతం భరించుకునే పరిస్థితి వచ్చింది. పంట నిలువునా ఉంటే హార్వెస్టర్ సాయంతో పట్టించుకుంటే తక్కువ ఖర్చుతో ఇంటికి చేరేదని రైతులు అంటున్నారు.



అలాగే నేలకొరిగిన జొన్న కోతకు పంట తీతకు డబుల్ ఖర్చులు పెట్టుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖర్చులు అధికమైన గిట్టుబాటు ధరలు లేవు. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను త్వరలో ఏర్పాటు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## బాసరలో సీఎం పర్యటన సందర్భంగా
# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**కుభీర్; ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసర ఆలయంలో వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. సీఎం పర్యటన సందర్భంగా జిల్లాలోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. కుభీర్ మండల కేంద్రం ఉద్యమ నాయకుడు పుప్పాల పీరాజీ తోపాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్, మాజీ వైస్ ఎంపీపీ మోహియోద్దీన్, మాజీ సర్పంచ్ జీ బాబు, దత్తాత్రిని సోమవారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు, 420 హామీలను బుట్ట దాఖలు చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేసి ప్రజల్లో తిరుగుతున్న సీఎంను ప్రజలు ప్రశ్నించకుండా ముందస్తు అరెస్టులకు పాల్పడి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం మక్క రైతులు పండించిన పంటకు మద్దతు ధర లేక విలవిల్లాడుతున్నారని వెంటనే మక్కా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన, ముఖ్యంగా రైతుల పక్షాన బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.



## ప్రమాదవశత్తు మొక్కజొన్న పంట దగ్ధం



**కుభీర్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మాలేగాం గ్రామంలో సోమవారం ప్రమాదవశత్తు మొక్క జొన్న పంట పూర్తిగా కాలి బూడిద కావడం జరిగింది. రైతు తెలపిన వివరాల ప్రకారం కుభీర్ మండలంలోని మలేగాం గ్రామానికి చెందిన గౌతమ్, భోజరం అనే ఇద్దరి రైతులకు సంబదించిన ఐదు ఎకరాల మొక్క జొన్న పంటను సాగుచేశారు. దింతో పంట చేతికి వచ్చి కోత కోసి అరబెట్టగా సోమవారం మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశత్తు ఒక్కసారిగా మంటలు చిలరేగి మొక్కజొన్న పంటకు తగిలింది. దీంతో ఎంతో కష్టపడి పంటలు సాగు చేసి చేతికి వచ్చిన సమయంలో కళ్ళముందే కాలి బూడిద కావడం చూసి రైతు కన్నీరు మున్నీరయ్యారు. దీంతో రైతు దాదాపుగా 3 లక్షల వరకు నష్టపోయినట్లు తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించేలా చూడాలన్నారు.

## ఇంటింటికి కరపత్రాల పంపిణీ



**ముథోల్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
కుంటాల మండలంలోని ఓలా గ్రామంలో బుధవారం నిర్వహించి హిందూ సమ్మేళన కరపత్రంలను ఇంటింటికి పంపించేశారు. అధ్యక్షులు జి వెంకట్ సర్పంచ్ కట్ట రవి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనానికి పెద్ద ఎత్తున మహిళలు యువకులు తరలిరావాలని రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు సంతోష్ సాయిరాజ్ పటేల్ దాస్ రాందాస్ తదితరులు ఉన్నారు.

## మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య

**లక్ష్మణచాంద, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**



లక్ష్మణచందా మండలం చింతలచాంద గ్రామంలో మద్యానికి బానిసైన శైలేందర్ అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు హెడ్ కానిస్టేబుల్ శంకర్ సోమవారం తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా మద్యానికి బానిసైన శైలేందర్, మార్చి 28న మద్యానికి డబ్బులు ఇవ్వాలని తల్లితో గొడవపడి పురుగుల మందు తాగాడు. చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రి, అనంతరం నిజామాబాద్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, సోమవారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## టెన్త్ మూల్యాంకన విధులు బహిష్కరణ



**నిర్మల్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని సెయింట్ థామస్ స్కూల్‌లో పదవ తరగతి మూల్యాంకన విధులను సోమవారం మధ్యాహ్నం ఉపాధ్యాయులు బహిష్కరించి నిరసన తెలిపారు. గతేడాదికి చెందిన మూల్యాంకన రెమ్యూనరేషన్ ఇప్పటివరకు చెల్లించలేదని ఐక్య ఉపాధ్యాయ సంఘం నాయకులు పేర్కొన్నారు. రేపటిలోపు చెల్లించకపోతే మూల్యాంకన విధులు బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు. ఈ నిరసనలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు



**ముథోల్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలను మంగళవారం ఆయా గ్రామాల్లో నిర్వహించారు. కల్లూరు కుంటాల ఓలా లింబకి గ్రామంలో కార్యక్రమంలో జెండాలు ఎగురవేశారు, కుంటాల సర్పంచ్ జక్కుల గజేంధర్ మాట్లాడుతూ... బిజెపి చేసిన సేవలను సంక్షేమ పథకాలే పార్టీని మూడవసారి అధికారంలోకి తీసుకోచ్చాయని కొనియాడారు. ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా ఆవిర్భావించిన పార్టీలో కార్యకర్తలను అయినందుకు గర్వంగా ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుబీరే రాజన్న ఎర్రోజు ప్రశాంత్ నాయకులు సౌదరి లక్ష్మణ్ పటేల్ కల్యాణి గజేంధర్ తాటి శివ సుద్దపు ముత్యం మాధవ్ రావ్ న్యకాపు నరేందర్ బోగ రవీందర్ సట్ల వినోద్ ఎడ్ల గజేందర్ ముద్దం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని సన్మానించిన
# ఖానాపూర్ కాంగ్రెస్ కౌన్సిలర్లు



**ఖానాపూర్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం బాసర దేవాలయ బ్రహత్ ప్రణాళిక పునర్నిర్మాణ ప్రారంభ కార్యక్రమంలో ఆయన పర్యటన సందర్భంగా ఖానాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, నిమ్మల రమేష్ శాలువాతో సన్మానించారు. బాసర కార్యక్రమానికి తరలి వెళ్లిన ఖానాపూర్ కాంగ్రెస్ కార్యకర్తలు అందరిని ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు వెడమా బొజ్జు పటేల్ సీఎం రేవంత్ రెడ్డిని కల్పించారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్టం కొరకు, మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు కృషి చేయాలని సీఎం చెప్పినట్లు కౌన్సిలర్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సీఎం చెప్పినట్లు తెలిపారు.

## నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అభినందించిన సీఎం



**ముథోల్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
బాసర పర్యటన సందర్భంగా నిర్మల్ మున్సిపల్ చైర్ పర్సన్ అప్పల కావ్య గణేష్ చక్రవర్తిని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే కాలం మీది అమ్మ అంటూ చైర్మన్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేడుమ బుజ్జి పటేల్ కాంగ్రెస్ నియోజకవర్గ శ్రీహరి రావు ఉన్నారు.

# పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా

**- 18 క్వింటాళ్లు పట్టివేత,**
**ముగ్గురికి రిమాండ్**

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్‌లో రాయితీ (పీడీఎస్) బియ్యం అక్రమ రవాణా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. స్థానికంగా సేకరించిన బియ్యాన్ని మహారాష్ట్రకు తరలిస్తున్న సమయంలో పోలీసులు దాడి చేసి భారీగా బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మూడు ఆటోలలో తరలిస్తున్న మొత్తం 18 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. పక్కా సమాచారంతో కాగజ్‌నగర్ టౌన్ పోలీసులు ఆదివారం సాయంత్రం దాడి నిర్వహించింది. అక్రమంగా తరలిస్తున్న ఆటోలను అడ్డుకుని తనిఖీ చేయగా బియ్యం సంచులు బయటపడ్డాయి. విచారణలో కార్డు దారుల నుంచి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి, ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ఈ కేసులో సయ్యద్ సికిందర్ అలీ, షేక్ ఖాజా మొయినుద్దీన్, షేక్ ఆరిఫ్‌లను నిందితులుగా గుర్తించి కేసు నమోదు చేశారు. నిందితులు కాగజ్‌నగర్ ప్రాంతంలోనే ఉండి ఈ అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన బియ్యం, మూడు ఆటోలను పోలీసులు సీజ్ చేశారు. సోమవారం నిందితులను కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండ్



విధించారు. తదుపరి విచారణ కొనసాగుతోంది. ఈ సందర్భంగా కాగజ్ నగర్ డీఎస్పీ వహీదుద్దీన్ మాట్లాడుతూ పీడీఎస్ బియ్యం దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమ రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు.

# అరెస్టులకు భయపడేది లేదు

**- మండల బీఆర్ఎస్ నాయకులు**

**కుభీర్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని ఉద్యమ నాయకుడు పుప్పాల పీరాజీ తోపాటు బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎన్నిల అనిల్, మండల పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మోహియోద్దీన్, మాజీ సర్పంచ్ జీ బాబు, దత్తాత్రి లను సోమవారం సీఎం రేవంత్ రెడ్డి బాసర పర్యటన సందర్భంగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు ఎన్ని లారీలు మాట్లాడుతూ... 6 గ్యారంటీలు, 420 హామీలను బుట్ట దాఖలు చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేసి ఇప్పుడు ప్రజలలో తిరగమంటే ప్రశ్నించేవారు ఉన్నారు. భయపడుతున్నారని ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే 420 హామీలను అమలుచేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే వారిని ముందస్తు అరెస్టులకు పాల్పడి గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ప్రస్తుత తరుణంలో మక్క రైతులు పండించిన పంటకు మద్దతు ధర లేక విలవిల్లాడుతున్నారని వెంటనే మక్కా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ నియోజక వర్గంలోని నిర్మల్ టౌన్, నిర్మల్ రూరల్, సారంగాపూర్, దిలావర్ పూర్, నర్సాపూర్, లక్ష్మణ్ చందా, మామడ, సోన్ మండలాలకు చెందిన 102 మంది లబ్దిదారులకు రూ. 25,86,000/-ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు



సత్యం చంద్రకాంత్, జిల్లా పట్టణ బీజేపీ నాయకులు, పట్టణ అధ్యక్షులు, పట్టణ కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో జెండా ఎగురవేత



**నిర్మల్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రితేష్ రాథోడ్ జెండాను ఎగరవేశారు. బిజెపి 47వ వార్షికోత్సవ సందర్భంగా జెండాను ఎగురవేసి మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు నరేంద్ర మోడీ నాయకత్వంలో సంక్షేమ ఫలాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భూమయ్య అంజు కుమార్ రెడ్డి, చిన్నారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## ఉపాధ్యాయుల నిరసన



**నిర్మల్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
పదవ తరగతి పరీక్షల మూల్యాంకన పారితోషికం చెల్లించాలని మంగళవారం ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఐక్య ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో ధర్మం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు భూక్య రాజేష్ నాయక్ దాసరి శంకర్, రవికాంత్, క్రాంతి కుమార్, హరి హరి ప్రసాద్, మష్యుద్దిన్, మహేంద్ర చారి, శశిరాజ్, దేవేందర్, తదితరులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. గత సంవత్సరం సమగ్ర కుటుంబ సర్వే నిధులు, గత సంవత్సరం పదవ తరగతి పరీక్ష పేపర్లు దిద్దిన ఉపాధ్యాయులకు డబ్బులను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

## అడవికి నిప్పు పెట్టిన వ్యక్తికి రిమాండ్..



**జన్నారం, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
తాళ్లపేట్ రేంజ్ పరిధిలోని తపాల్పూర్ సెక్షన్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమంగా చెట్లు నరికివేత,అటవీ ప్రాంతంలో నిప్పు పెట్టిన ఘటనకు సంబంధించి అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని తాళ్లపేట్ ఎఫ్ఆర్ఓ సుష్మారావు తెలిపారు. ఈ కేసులో నిందితుడు ఏ1. జైనేని రాజేష్ ఏ జైనేని రాజం, తండ్రి భీమయ్య, ఊట్ల గ్రామం, దండేపల్లి మండలం వాసి. ఇతడు తపాల్పూర్ సెక్షన్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమంగా చెట్ల నరికివేతకు పాల్పడటమే కాకుండా అటవీ ప్రాంతంలో నిప్పు పెట్టినట్టు విచారణలో తేలిందన్నారు. అటవీ శాఖ అధికారులు నిందితుడిని తత్రపోషగూడ గ్రామంలో పట్టుకొని, చట్టపరమైన చర్యలు చేపట్టి గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరు పరిచారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు పంపించడం జరిగిందన్నారు. అటవీ సంపదను నాశనం చేసే చర్యలు, అక్రమ చెట్ల నరికివేత, అటవీ ప్రాంతాల్లో నిప్పు పెట్టడం వంటి నేరాలపై అటవీ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తుందని తెలియజేస్తూ, అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద కదలికలు లేదా అక్రమ కార్యకలాపాలు గమనించిన పక్షంలో ప్రజలు సమీప అటవీ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని అటవీ శాఖ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**కాగజ్‌నగర్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణం సర్సిల్క్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భాజపా జెండా ఎగురవేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటాల వలన భారతీయ జనతా పార్టీ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని, గ్రామ గ్రామాన, వీధి వీధిన భారతీయ జనతా పార్టీ వికసించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరభద్ర చారి, కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్ రావు, గజ్జల లావణ్య లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ సింధం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, బాల్క శ్యామ్ భాజపా పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు చిప్పకుర్తి శ్రీనివాస్, నాయకులు అరుణ్ లోయ సాంబయ్య, రాణి, శకుంతల, మంజుల, అర్జున్, సౌరబ్, లోకేష్, సాయి, సంతోష్, శ్రీనివాస్, అనిల్, సదానందం, మహేష్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరిగెల నాగేశ్వర్ రావుతో కలిసి ధోని శ్రీశైలం పార్టీ జెండాను ఎగురవేసి బీజేపీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశంలోని ప్రధాన జాతీయ రాజకీయ పార్టీలలో బీజేపీ ఒకటిగా ఎదిగి దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. 1980లో స్థాపితమైన భారతీయ జనతా పార్టీ దేశంలో జాతీయత, సాంస్కృతిక విలువల పరిరక్షణ, బలమైన జాతీయ రక్షణ వంటి లక్ష్యాలతో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో బీజేపీ ప్రముఖ స్థానాన్ని సంపాదించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరభద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగెల మల్లికార్జున యాదవ్, సొల్లు లక్ష్మి, కృష్ణ కుమారి, కేసరి ఆంజనేయులు గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ మెరుగు శంకర్, ఆసిఫాబాద్ బీజేపీ మండల అధ్యక్షుడు సుంకరి పెంటన్న, రుకుం ప్రహ్లాద్, కోట గొల్లయ్య, వెంకన్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**బెజ్జూర్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ సమీపంలో బెజ్జూర్ తాజా మాజీ ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా తెలంగాణ జావిద్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ చలివేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ రామ్మోహన్రావు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ.. ఎండ వేడిమి నుండి ప్రజలను ఆదుకునేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ఎండాకాలం బాటసారిలు వాహనదారులకు కార్యాలయానికి వచ్చే కక్షిదారులకు దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిత్యం పరిశుభ్రమైన చల్లటి మంచినీరు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బషరత్ ఖాన్, అమీరుద్దీన్, దుర్గం తిరుపతి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## సీఎం పర్యటన విజయవంతం



**నిర్మల్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో బాసర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన అందరి సహకారంతో విజయవంతమైందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యట సందర్భంగా జిల్లా అధికారులు బాసరలో అన్ని ఏర్పాట్లు చూశారని తెలిపారు. బాసర ఆలయ చరిత్రలో 225 కోట్లతో చేపట్టి ఈ అభివృద్ధి పనులు మైలురాయి వంటిదని తెలిపారు.

## హిందూ సమ్మేళనానికి కుటుంబ సమేతంగా తరలిరావాలని పిలుపు



**కుభీర్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వరాలయంలో మంగళవారం నిర్వహించే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి కుటుంబ సమేతంగా వేలాదిగా తరలిరావాలని సంఘాల నాయకుల పిలుపునిచ్చారు. సోమవారం విట్టలేశ్వర మందిరంలో జరిగిన కార్యక్రమంలో సమ్మేళన నిర్వాహక కమిటీ అధ్యక్షులు చిమ్మన్ అరవింద్, మున్నూరు కాపు, యాదవ, ఆర్యవైశ్య కుల సంఘాలతో పాటు 18 కుల సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలానంద భారతి స్వామి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సమ్మేళనంలో గోమాత పూజ అనంతరం సామూహిక కుంకుమార్చన, హనుమాన్ చాలీసా పారాయణంతో పాటు స్వామివారి ప్రసంగం ఉంటుందని వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బొమ్మిడి మల్లేష్, ఏశాల దత్తాత్రి, పడిపెల్లి గంగాధర్, రోహిత్ ధర్మసేన, లింగన్న, బోయిడి అభిషేక్, గోనె విట్టల్, కుల సంఘాల ప్రతినిధులు, నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ కుటుంబానికి
# ఆర్థిక సహాయం అందజేత

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
పిఆర్టీయూ టీఎస్ సంఘం సంక్షే మ నిధి నుంచి వాంకిడి మండలంలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన మోతే శ్రీనివాస్ కు టుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించారు. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన మోతే శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు గురువారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పిఆర్టీయూ టీఎస్ సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరీక్షల విభాగం అధికారి జనార్ధన్, పిఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సునార్కర్ అనిల్ కుమార్, గౌరవ అధ్యక్షుడు ఉప్పుల నరసింహాచారి, మండల విద్యాశాఖ అధికారి శివచరణ్ పాల్గొన్నారు.

# సీఎంపీఎఫ్ చిట్టీలు ఎప్పుడిస్తారు
## సీఐటీయూ అధ్యక్షుడు బాలాజీ

**మంచిర్యాల, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
సింగరేణి కార్మికులకు ఇవ్వాల్సిన సీఎంపీఎఫ్ చిట్టీలు సింగరేణి సంస్థ గత నాలుగైదు ఏం డ్లుగా ఇవ్వడం లేదని, ఇంకా ఎపుడిస్తుందని సీఐటీయూ అధ్యక్షులు గుల్ల బాలాజీ ప్రశ్నించారు. సోమవారం సిఐటియు వ్యవస్థాపక సభ్యులు బీటీ రణ దివే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన అనంతరం సీఐటీయూ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులకు గత మూడు, నాలుగు సంవత్సరాల నుంచి సీఎంపీఎం చిట్టీలు ఇవ్వడం లేదనీ, దీనివల్ల కార్మికు ల పట్టు పైసలు జమ అవుతున్నాయో, లేదో తెలియడం లేదని, ఈ డబ్బులు ఏమైనా పక్కదారి పడుతున్నాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. దీనిపై సింగరేణి అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ప్రతి సంవ త్సరం కట్టవలసిన వడ్డీ రేటును తక్కువగా కడుతూ కార్మికులను సిఎంపిఎఫ్ మోసగిస్తున్నారని, పారదర్శకంగా ఉండడం కోసం కార్మి కుల యొక్క మొబైల్ లో ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేస్తున్నామని, నిలువలు చూపెట్టడానికి తగిన చర్యలు తీసుకున్నామని అధికారులు చెప్తున్నారు, కానీ ఆచరణలో అలాంటివి ఏమీ జరగడం లేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా కార్మికులకు భరోసా కల్పిస్తూ, వారి సీఎం పిఎఫ్ అమౌంట్‌ను గతంలో మాదిరిగా చిట్టిల రూపంలో ప్రతి కార్మికునికి అందజేయాలని, లేనిపక్షంలో కార్మికులు చేపట్టబోయే ఆందోళనకు సింగరేణి యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలన్నారు. గెలిచిన ప్రాథమిక సంఘాలు కార్మికుల యొక్క మౌలిక సమస్యలు పరిష్కరించకుండా యాజమాన్యం చెప్పు చేతుల్లో ఉంటున్నారని, ఆర్ ఎల్ సీ ఇచ్చిన రెండు సంవత్సరాల కాల పరిమితి ముగిసినందున వెంటనే అన్ని కార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిళ్ళ శ్రీనివాస్, పెరుక సదానందం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# వచ్చే నెలలో హీరపూర్‌కు సీఎం రాక

**మాజీ ఎంపీ సోయం బాపూరావు**



**ఉట్నూర్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న మే నెలలో ఇంద్రవెల్లి మండలం హీరాపూర్‌లో పర్యటిచనున్నట్లు సమాచారం. 2020 ఏప్రిల్ 20న అప్పుడు ఎంపీ హోదాలో రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి అమర వీరులకు నివాళులు అర్పించిన అనంతరం హీరాపూర్ గ్రామాన్ని పర్యటించారు. మరోసారి హీరాపూర్ గ్రామానికి వచ్చి, గిరిజనుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానికి కృషి చేస్తానని ఆరోజు హామీ ఇచ్చారు. ఆదివాసీ మహిళలతో కలిసి భోజనం చేశారు. 2020 ఏప్రిల్ 20న హీరాపూర్ గ్రామాన్ని సందర్శించిన విషయాన్ని సోమవారం ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన.. బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మాజీ ఎంపీ సోయం బాపురావును పిలిచి కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షుడిగా, ఎంపీ గా 2020 ఏప్రిల్ 20న సందర్శించిన హీరాపూర్ గ్రామానికి వచ్చేనెల స్వయంగా అక్కడికి వస్తానని చెప్పినట్లు మాజీ ఎంపీ సోయం బాపురావు తెలిపారు. హీరాపూర్, వడగావ్ పంచాయతీలతో పాటు ఇంద్రవెల్లి మారుమూల గ్రామాల సమస్యలను తెలుసుకునేందుకు జిల్లా అధికారుల బృందాన్ని పంపించి, పూర్తి వివరాలు సేకరిస్తానని, హీరాపూర్ ను సందర్శించే ముందు మండల సమస్యలను గుర్తించి వాటి మంజూరు చేస్తానని సీఎం తనతో స్వయంగా చెప్పారని, మే నెలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన ఉంటుదని సోయం బాపూరావు పేర్కొన్నారు.

# దేశాభివృద్ధిలో బీజేపీదే కీలక పాత్ర



**కాగజ్‌నగర్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
దేశాభివృద్ధిలో బీజేపీదే కీలక పాత్రని, గ్రామ గ్రామాన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీశ్‌బాబు పేర్కొన్నారు. బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణం సర్సిల్‌లోని తన ఎమ్మెల్యే నివాసంలో బీజేపీ జెండాను ఎగురవేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరిగెల నాగేశ్వర్ రావుతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరభద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగెల మల్లికార్జున యాదవ్, కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్ రావు, గజ్జల లావణ్య లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ సింధం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, బాల్క శ్యామ్, భాజపా పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చిప్పకుర్తి శ్రీనివాస్, సొల్లు లక్ష్మి, కృష్ణ కుమారి, కేసరి ఆంజనేయులు గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ మెరుగు శంకర్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సుంకరి పెంటన్న తదితరులు పాల్గొన్నారు.



## హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్

**మంచిర్యాల, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు గైని సాయి మోహన్ ని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ అన్నారు. ప్రజా సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తారనే భయంతోనే ప్రభుత్వం ఇలాంటి ముందస్తు అరెస్టులకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. అరెస్టులతో ప్రశ్నించే గొంతులను నొక్కలేరనీ, నిర్బంధాలు మా పోరాట పటిమను ఇంకా పెంచుతాయి తప్ప తగ్గించవన్నారు. పోలీసులు వెంటనే గైని సాయిమోహన్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలపడం భారత రాజ్యాంగం కల్పించిన హక్కు, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ (రెడ్డి) ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

# పిల్లల రక్షణ కోసం..



**బెజ్జూర్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బాల సురక్ష (చైల్ సేఫ్టీ)పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా 'సేఫ్ టచ్.. అన్‌సేఫ్ టచ్' గురించి విద్యార్థులకు వివరంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ వసంత్ కుమార్ అభ్యర్ధన మేరకు, ఇంపాక్ట్ సంస్థ సభ్యులు కే .దర్శన, కే .దుర్గా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బాల రక్ష ట్రైనర్ చెంచులక్ష్మి ఈ కార్యక్రమం నిర్వహించారు.

## గురుకులంలో కాయకల్ప
# అవగాహన కార్యక్రమం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట గురుకుల పాఠశాలలో సోమవారం స్వచ్ఛభారత అభియాన్ లో భాగంగా కాయకల్ప అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బెల్లంపల్లి సీహెచ్సీ ఆధ్వర్యంలో జరిగిన కాయకల్ప అవగాహన కార్యక్రమంలో డాక్టర్ స్వరూప రాణి ఫిజియోథెరపిస్ట్ మాట్లాడుతూ మన చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాలించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండచ్చన్నారు. చేతులను ఎలా శుభ్రంగా ఉంచుకోవాలో బెల్లంపల్లి ఏఎన్ఎం శిక్షణ విద్యార్థులు నృత్యం ద్వారా చూపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ వైద్యులు చెప్పిన సూచనలు పాటించాలన్నారు. విద్యార్థులందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సిహెచ్ నర్సింగ్ ఆఫీసర్లు పైమా, మమత ,హెడ్ నర్స్‌లు షీలా , స్టెల్లా తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బీజేపీ

**పార్టీ ఆవిర్భావ వేడుకల్లో ఎంపీ, ఎమ్మెల్యే వెల్లడి**



**ఆదిలాబాద్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
దేశంతో పాటు ధర్మ పరిరక్షకై ఏర్పాడిన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని న్యూ హౌజింగ్ బోర్డులో గల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ గోడం సగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, పార్టీ అధ్యక్షుడు బ్రహ్మానంద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతమాత, శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాలు ఉపాధ్యాయ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండీ గోడం నగేష్ మాట్లాడుతూ... దూరదృష్టితో అనాడు జనసంఘ్ పార్టీ ఏర్పడి కాలక్రమేనా బీజేపీగా అవితరించిందన్నారు. పార్టీ నిర్మాణం, ప్రజాస్వామ్య పరిరక్షణ, నితీ, నిబద్ధతతో కూడిన బీజేపీలో పని చేయడం గర్వకారణమన్నారు. ప్రతి దేశ పౌరునికి భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో బీజేపీ అవతరించిందన్నారు. అనాడు వాజ్పేయి... నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనలో నీతివంతమైన పరిపాలన సాగుతుందన్నారు. బీజేపీని మరింత బలోవేతం చేసేందుకు యువత పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... అనాడు ఐదుగురు సభ్యులతో ప్రారంభమై నేడు కోట్లది మంది సభ్యుల తో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని గుర్తు చేశారు. బీజేపీలో పని చేయడం అంటే దేశ రక్షణకు సైన్యంలో పని చేసినంత తృప్తి లభిస్తుందన్నారు. ఇప్పటికే 8 మంది ఎంపీలు, 8 ఎమ్మెల్యేలు గెలుపొందగా తాజాగా మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కౌన్సిలర్ల సంఖ్య సైతం పెరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో బీజేపీ రానున్న ఎన్నికల్లో తెలంగాణాలో సైతం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయ ర్ విజయ్, వేదా వ్యాస్, జోగు రవి, పోశన్న, గంట జీవన్, బోడిగాం శ్రీకాంత్, రాకేష్, నగేశ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లాపై సీఎం వరాల జల్లు

- గూడెం ఆలయం అభివృద్ధికి చర్యలు
- ప్రాణహిత-చేవేళ్ల పనులకు త్వరలో శ్రీకారం
- పిప్పిరి సభ సాక్షిగా ముఖ్యమంత్రి హామీల వర్షం
- సభకు జిల్లా నుంచి భారీగా జన సమీకరణ

**మంచిర్యాల, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజక వర్గంలోని పిప్పిరి గ్రామంలో సోమవారం నిర్వహించినబహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంచిర్యాల జిల్లాపై వరాల జల్లు లు కురిపించారు. గూడెం ఆలయ అభివృద్ధితోపాటు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తుమ్మిడిహెట్టి వ ద్ద ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టును త్వరలో ప్రారంభిం చనున్నట్లు సభా సాక్షిగా సీఎం ప్రజలకు హా మీ ఇచ్చారు. సీఎం హామీలతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతుండగా, త్వరలో చర్యలు చేపట్టాలన్న ఆదే శాలు జిల్లా కలెక్టర్‌లకు జారీ అయ్యాయి.

**గూడెం ఆలయం అభివృద్ధికి చర్యలు...**

జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం రమాస హిత శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయనన్నట్లు సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. ఇక గూడెం ఆలయంలో భక్తుల రద్దీకి సరిప డా సౌకర్యాలు లేవని, అభివృద్ధి చేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన సీఎం గూడెంసత్యనారాయణ స్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రేంసాగర్‌రావు అభ్యర్థన మేరకు గోదావరి పుష్కర పనుల్లో భాగంగా ఆలయాల అభివృద్ధికి హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న ఆలయాల అభివృద్ధిలో భాగంగా గూడెం ఆలయానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సీం జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. మొట్ట మొదట గూడెం ఆల యం పనులు చేపట్టిన తరువాతనే మిగతా మందిరాల పనులు చూడాలన్నారు. గూడెం ఆలయం అభివృద్ధికి ఎన్ని నిధులు అవసరం అవుతాయో ప్రతిపాదనలు పంపాలని సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా గూడెం సత్యనారాయణ స్వామి ప్రసాదాన్ని ఎమ్మెల్యే మంచిర్యాల మునిసిపల్ మేయర్ ధరణి మధూకర్, డి ప్యూటీ మేయర్ రమ్యలతో కలిసి సీఎంకు అందజేశారు.

**ప్రాణహిత -చేవేళ్ల ప్రారంభానికి హామీ....**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగానికి సాగునీరు అందించే ప్రాణహిత-చేవేళ్ల పునర్నిర్మాణ పనులను త్వ రలో ప్రారంభిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. తలాపునే గోదావరి ఉన్నప్పటికీ ఇక్కడి రైతాంగానికి సరిపడా సాగు నీరు అందడంలేదని, ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రేం సాగర్‌రావు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనికి స్పం దించిన సీఎం త్వరలోనే ప్రాజెక్టు పనులు ప్రారంభి స్తామని హామీ ఇచ్చారు. నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రూపుదిద్దుకున్న ప్రాజెక్టును కాలరాసి, గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిందని, దాని వల్ల ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని సీఎం అన్నారు. 160 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మా ణం జరిగితే ఉమ్మడి ఆదిలాబాద్ రైతాంగానికి సాగు నీటి ఇబ్బందులు తప్పుతాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేస్తామని, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు. ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులను తానే ప్రారంభిస్తాని, వీలైనంత త్వరగా పూర్తి చేసి, నీళ్లు పారించడం ద్వారా ఇక్కడి రైతుల కళ సా కాకారం చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

**సీఎం సభకు భారీగా జనసమీకరణ....**

బోథ్ నియోజక వర్గంలోని పిప్పిరిలో జరిగిన ముఖ్యమంత్రి బహిరంగ సభకు మంచిర్యాల జిల్లా నలుమూలల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఉదయం ఎనిమిది గంటలకు 500కుపైగా బస్సులు, వందకు పైగా కార్లలో దాదాపు 30వేలకు పైగా కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలను ఆ పా ర్టీ నాయకులు తరలించారు. కాంగ్రెస్ హయాంలో అ ప్పటి శాసనసభా పక్షనేత, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాద యాత్రకు మూడేళ్లు పూర్తి కావస్తుండటం, రేవంత్ ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ఉత్సవాల్లో భాగంగా పిప్పిరిలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఇందులో భాగంగా మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ నుంచి ప్రతి డివిజన్‌కు 300 మంది లక్ష్యంగా జనసమీకరణ జరిగింది. అలాగే చె న్నూరు, బెల్లంపల్లి నియోజక వర్గాల నుంచి సైతం పెద్ద మొత్తంలో ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లారు.



## ప్రజలకు ఇబ్బందుల్లేకుండా
# సేవలందించాలి

**ముథోల్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
పట్టణ ప్రజలకు అవసరమైన సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ తూమోల్ల దత్తాత్రి అన్నారు. ఈ మేరకు సోమవారం తన కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో పారిశుధ్యం, ఇంటింటికి శుద్ధమైన తాగునీటి సరఫరా, ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరగాలన్నారు. ఇంకా ఆయా విభాగాలకు పలు సూచనలు, సలహాలు చేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వై నవీన్, డీఈఈ సంతోష్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లక్షెట్టిపేట మండల
# ఇంచార్జీగా ముజఫర్ అలీఖాన్

**జన్నారం, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ముజఫర్ అలీఖాన్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సోమవారం నియమించింది. లక్షెట్టిపేట మండల కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నాయకులు అనుసంధానంచేసుకొని శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ముసాఫర్ అలీ ఖాన్ తెలిపారు.



# అధైర్య పడకండి.. అండగా ఉంటాం

## విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపిన పోలీసులు

**కోటపల్లి, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
అధైర్య పడకండి అండగా ఉంటా మని చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని ఆశ్రమ పాఠశాల విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు వారితో సమావేశ మయ్యారు. విద్యార్థుల్లో ఆత్మస్థయిర్యాన్ని నింపడానికి, పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంచే దిశగా పోలీసుల ఉన్నతాధికారుల సూచనల మేరకు సీఐ కృష్ణ, ఎస్ఐ రాజశేఖర్ వినూత్న కార్యక్రమం చేపట్టారు. విద్యార్థినులు ధైర్యంగా ఉండాలని ఆత్మహత్యలు పరిష్కారం కాదన్నారు. విద్యార్థులు భవి ష్యత్‌కు ప్రణాళికలు వేసుకుని క్రమ శిక్షణతో చదవాలని, ముఖ్యంగా పరీ క్షల ఫలితాల సమయంలో ఎలాంటి ఆందోళనలకు గురై కఠిన నిర్ణయాలు తీసుకోవద్దని హితవు పలికారు. ఓటమిని కూడా ధైర్యంగా ఎదుర్కొని ముందడుగు వేయాలని సూచించారు. మహిళా కానిస్టేబుళ్ల ఆధ్వర్యంలో పోలీసు భరోసా అందుబాటులో ఉంటుందని, విద్యార్థినులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, ఆదపలో ఉన్నా తక్షణమే పోలీసులను సంప్రదించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజన సౌకర్యాలను పరిశీలించి వారితో క లిసి భోజనం చేశారు. తర్వాత విద్యార్థినీలకు పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చే శారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్, హెచ్ఎం మధు నయ్య, మహిళ కానిస్టేబుళ్లు మౌనిక, దీక్షిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచార యత్నం

**నిందితుడి అరెస్ట్ - నిందితుడిపై పోక్సో, కిడ్నాప్ కేసులు నమోదు - ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి**



**బోథ్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం):**
బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి సోమవారం వెల్లడించారు. బోథ్‌కు చెందిన ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారానికి యత్నించినట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు తక్షణమే స్పందించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుడిపై కిడ్నాప్, అత్యాచార యత్నంతో పాటు పోక్సో చట్టం కింద కఠినమైన కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంది. పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు లేదా రాస్తారోకోలు నిర్వహించడం నిషేధమని స్పష్టం చేశారు. సోషల్ మీడియాపై నిఘా: ఈ ఘటనపై సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టినా, విద్వేషాలు వ్యాపింపజేసినా అట్టి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియా కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు: "చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరూ సమానమే. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. బాధితులకు న్యాయం చేస్తాం. ప్రజలెవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు" అని డీఎస్పీ కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.



## ప్రతీ ఒక్కరు ఆరోగ్య
# చిట్కాలు పాటించాలి
## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 6 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఒక్కరూ ఆరోగ్య వంతంగా ఉండాలంటే ఆరోగ్య చిట్కాలు పాటించాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ ఆవరణలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల విద్యార్థులు చేపట్టిన 2కే రన్ ర్యాలీని అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సీతారాం, ప్రిన్సిపాల్ సుబోద్‌కుమార్‌లతో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య వంతంగా ఉండాలంటే ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతీ రోజు, నడక, వ్యాయామం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. ఆరోగ్య చిట్కాలు పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6 నుంచి 11 వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ర్యాలీ కుమరం భీం చౌరస్తా మీదుగా బస్టాండ్, అంబేద్కర్ చౌక్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, వైద్యాధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జనరల్ GENERAL NEWS




























# భయపెడుతున్న హీరోలు

అవును...మన తెలుగు హీరోలు భయపెడుతున్నారు. సినిమాల్లో ఫైట్లతో కాదు...సినిమా బయట రెమ్యూనరేషన్లతో. వచ్చినా రెమ్యూనిరేషన్లు తగ్గించరు. కానీ, ఒక్క హిట్ పడితే రెమ్యూనరేషన్ పెంచేస్తున్నారు.సరే..పెద్ద హీరోలు సరిపెట్టుకోవచ్చు.ఏళ్ల తరబడి ఫ్లాపులు ఇస్తున్న హీరోలు, గట్టిగా మూడు నాలుగు సినిమాలు చేయని చిన్న హీరోలు అందరిదీ ఇదే దారి.ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన కిరణ్ అబ్బవరం... బోలెడు ఫ్లాపుల తరువాత రెండు హిట్ లు పడగానే....ఆరు నుంచి ఏడు కోట్లు డిమాండ్ చేస్తున్నారట...సరే..కిరణ్ అంటే కొన్ని సినిమాలు చేసారు అని సరిపెట్టుకుందాం.ఉప్పెన తరువాత హిట్ అన్నది లేని వైష్ణవ్ తేజ్ ను ఆ మధ్య ఒక నిర్మాత అప్రోచ్ అయితే అయిదు కోట్లు అడిగారట..దాంతో ఆ నిర్మాత సైలంట్ అయ్యారు. ఇప్పడిప్పడే గుర్తింపు తెచ్చుకుంటున్న సంతోష్ శోభన్..తన కపుల్ ఫ్రెండ్లీ హిట్ కాగానే మూడు కోట్లు అడగడం ప్రారంభించారట.శ్రీవిష్ణుకు కాస్త మంచి పేరు వుంది.రెండు మూడు హిట్ లు పడేసరికి ఆయన ఇప్పడు ఏడు కోట్లు అడుగుతున్నారన్నది ఇండస్ట్రీ టాక్.హిట్ లు లేని గోపీచంద్ ఇంకా ఎనిమిది కోట్లకు తగ్గడం లేదు.వరుసగా ఫ్లాపులు పడుతున్నా విశ్వక్ సేన్ ఏడు కోట్లు అడుగుతున్నారట. సినిమాలు చూస్తే థియేటర్ దగ్గర బావురుమంటున్నాయి.రెండు రాష్ట్రాలకు కలిపి 12 కోట్లకు విలువ కట్టిన శర్వానంద్ బైకర్ సినిమా కలెక్షన్లు చాలా తక్కువ వున్నాయి. ఆ సినిమా హీరో శర్వానంద్ రెమ్యూనరేషన్ మాత్రం తొమ్మిది నుంచి పది కోట్లు. ఇటీవల వస్తున్న చిన్న, మిడ్ రేంజ్ సినిమాలు అన్నింటిదీ ఇదే పరిస్థితి.రెమ్యూనరేషన్లు భారీగా ఉన్నాయంటూనే చాలా మంది నిర్మాతలు సైలెంట్ గా వుంటున్నారు. కొందరు మాత్రం రొటేషన్ కోసం చేస్తున్నారు. మరి కొందరు ఏదో ఒక సినిమా చేయాలని రంగంలోకి దిగుతున్నారు. మొత్తం మీద హీరోలు మాత్రం అంతా బాగుపడుతున్నారు





# జేడీ నయా ఇన్నింగ్స్

కమల్ హాసన్ చేసినన్ని పాత్రలు సినీ చరిత్రలోనే ఎవరూ చేసి ఉండరని నటుడు జేడీ చక్రవర్తి అన్నారు. తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రలో కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గాయపడ్డ సింహం' . మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో జేడీ చక్రవర్తి కీలకపాత్రలో నటించారు. ఈ సినిమా ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ తన పాత్ర గురించి చెప్పారు."నటులందరికీ కమల్ హాసన్ నటనే ఒక బెంచ్‌మార్క్. ఆయన చేసినన్ని పాత్రలు ప్రపంచ సినీ చరిత్రలో ఎవరూ ఇప్పటివరకూ చేయలేదు. ఇకపై కూడా ఆయన్ని బీట్ చేయడం కష్టమే. ఒక నటుడిగా నేను ఆయనకు ఏ విషయంలోనూ సరితూగను. ఆయనకు రాని అదృష్టం నాకు ఈ సినిమా రూపంలో దక్కింది. ఇందులో నాది అంత గొప్ప పాత్ర. చాలా వేరియేషన్స్ ఉంటాయి. ఇప్పటివరకూ కమల్ హాసన్ కూడా చేయని పాత్ర ఇది. కెరీర్‌లో చాలామందికి జయాపజయాలు ఉండొచ్చు. కానీ, ప్రతిఒక్కరికీ కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్ర ఒకటి ఉంటుంది. నాకు 'మనీ', 'అనగనగా ఒక రోజు' చిత్రాలు ఎప్పటికీ ప్రత్యేకమే. మళ్లీ చాలా ఏళ్ల తర్వాత ఆ సినిమాల్లో పోషించిన లాంటి పాత్ర వచ్చింది" అని జేడీ చక్రవర్తి చెప్పారు. 'గాయపడ్డ సింహం'లో ఎంతోమంది దర్శకులు నటించారని ఇది దర్శకుల చిత్రమని ఆయన అన్నారు.

# బాలీవుడ్‌లో రాశీ ఖన్నా జోరు

టాలీవుడ్ అందాల భామ రాశీ ఖన్నా ఇప్పడు బాలీవుడ్‌లో జెట్ స్పీడ్‌తో దూసుకుపోతోంది. ఇప్పటికే తన గ్లామర్, నటనతో హిందీ ప్రేక్షకులను మాయ చేసిన ఈ బ్యూటీ, ఇప్పడు ఏకంగా బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ సరసన నటించే బంపర్ ఆఫర్‌ను కొట్టేసింది. కామెడీ చిత్రాల కింగ్ అనీస్ బాజ్మీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌కు 'రామ్ ఔర్ శ్యామ్' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో రాశీ ఖన్నా ఒక కీలకమైన, గ్లామరస్ పాత్రలో మెరవబోతుండటం ఇప్పడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో అక్షయ్ కుమార్‌తో వెల్కమ్, సింగ్ ఈజ్ కింగ్ వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన అనీస్ బాజ్మీ, దాదాపు 16 ఏళ్ల తర్వాత మళ్లీ అక్షయ్‌తో జతకడుతున్నారు. ఈ సినిమాలో అక్షయ్, విద్యాబాలన్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, రాశీ ఖన్నా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలవబోతోందని టాక్. జనవరి 20న ముంబైలో ప్రారంభమైన ఈ సినిమా షూటింగ్, ప్రస్తుతం రెండో షెడ్యూల్ కోసం కర్జాత్‌కు షిఫ్ట్ కానుందట.ఈ నెల చివరలో ప్రారంభం కాబోయే ఈ షెడ్యూల్‌లో రాశీ ఖన్నా కూడా జాయిన్ కాబోతోందని తెలుస్తోంది. దర్శకుడు అనీస్ బాజ్మీ ఈ సినిమాపై ఫుల్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. ఇందులో కేవలం కామెడీ మాత్రమే కాకుండా, రాశీ ఖన్నా గ్లామర్, అక్షయ్ మార్క్ యాక్షన్, అదిరిపోయే సాంగ్స్ ఇలా పక్కా మాస్ మసాలా ఎలిమెంట్స్ ఉంటాయని సమాచారం. దిల్ రాజు నిర్మిస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం' కథాంశంతో ఈ చిత్రానికి పోలికలు ఉన్నాయనే వార్తలు వినిపిస్తున్నా, నిర్మాత దిల్ రాజు కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు రెట్టింపు అయ్యాయి. అక్షయ్ కుమార్ 'భూత్ బంగ్లా' ఏప్రిల్ మధ్యలో విడుదల కానుండగా, ఇప్పడు 'రామ్ ఔర్ శ్యామ్' షూటింగ్ కూడా శరవేగంగా సాగుతోంది. మొత్తానికి రాశీ ఖన్నా బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటడానికి రెడీ అయిపోయింది.



# మళ్ళీ వస్తా.. నిధులు ఇస్తా..!










- అభివృద్ధి బాటలో ఆదిలాబాద్..
- గడీల పాలన పారద్రోలి ప్రజా గమ్యం వైపు అడుగులు!
- రూ. 1238 కోట్లతో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన
- జూన్ 2న ఎయిర్‌పోర్ట్ పనులకు శిలాఫలకం
- త్వరలో పారిశ్రామికవాడ, యూనివర్సిటీ ఏర్పాటు
- బాసర క్షేత్రానికి రూ. 225 కోట్లు..
- దేశంలోనే అత్యుత్తమ ఆలయంగా తీర్చిదిద్దేలా ప్రణాళిక
- మేము సేవకులం: మేము పాలకులు కాదు.. ప్రజల కష్టాలు తెలిసిన సేవకులం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.
- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పనులు మళ్లీ ప్రారంభం
- రైతులకు సాగునీటి కష్టాల నుంచి విముక్తి
- రాబోయే ఎన్నికల్లో 100 పైగా సీట్లతో మళ్లీ అధికారంలోకి వస్తాం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.
- బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలని, విద్యా సౌకర్యాలు కల్పించాలి : ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం..
- కోటి మందిని కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఆదిలాబాద్ : రాష్ట్రంలో మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో నిర్వహించిన బహిరంగ సభకు ఆయన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి హాజరయ్యారు. ముందుగా ఆదిలాబాద్ కు రూ.1238 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్లలో గత పాలకులు చేయని పనులు చేస్తున్నామన్నారు. కానీ ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక ఎంత సేపు బురద జల్లే ప్రయత్నమే చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ గడీల పాలన, రాక్షస పాలన రానివ్వమని 2030 లో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో అక్రమ అరెస్ట్ లు,నిర్బంధాల సంస్కృతి కొనసాగిందన్నారు. ఎన్నో పోరాటాలు చేస్తేనే ప్రజా ప్రభుత్వం వచ్చిందని అందుకే ప్రజా పాలన సంబరాలు చేసుకుంటున్నామన్నారు. ఎన్నికల వరకే రాజకీయమని, మేము రాజకీయ ప్రత్యర్థులమే కానీ శత్రువులం కాదన్నారు. తెలంగాణ అంటేనే దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు.

**ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా..**

ఆదిలాబాద్ జిల్లాపై ప్రత్యేక అభిమానం ఉందని, మళ్ళీ మళ్ళీ వస్తూనే ఉంటానని నిధులు ఇస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో పీపుల్స్ మార్చ్ ఇక్కడ మొదలై ఖమ్మంలో విజయవంతంగా ముగిసిందన్నారు. గతంలో తాను గూడాలలో తిరిగినప్పుడు గమనించిన సమస్యలను ఇచ్చిన హామీలను ప్రస్తుతం ఒక్కొక్కటిగా నెరవేరిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో అందరికీ విద్యా, వైద్యం అందాలని,2030 లోపు ఆదిలాబాద్ జిల్లాను అత్యంత అభివృద్ధి చేసి చూపిస్తాం అన్నారు. ఇక్కడ అపారమైన ఖనిజ,వనరుల సంస్కృతి సంపదలున్నాయన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో రూ.1238 కోట్లతో అభివృధి పనులు ప్రారంభించామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని,సాగు నీటి సమస్యను ప్రస్కరిస్తామన్నారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ల సహకారంతో ఎయిర్ పోర్ట్ కోసం కృషి చేశామని, జూన్ 2న ఎయిర్ పోర్ట్ పనులకు శిలాఫలకం వేసి పనులు ప్రారంభిస్తామన్నారు.అదేవిధంగా పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తామని, యూనివర్సిటీ ఏర్పాటు కోసం త్వరలో ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. బాసర ఆలయ అభివృద్ధి కోసం రూ.225 కోట్లు మంజూరు చేశామన్నారు. దేశంలోనే బాసర ఆలయాన్ని గొప్ప ఆలయంగా తీర్చి దిద్దుతామన్నారు. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్ అభ్యర్థన మేరకు ఆలయానికి నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. నిర్మల్ లో యంగ్ ఇండియా స్కూల్ మంజూరు చేస్తామన్నారు. మళ్ళీ 2 నెలలకు ఒకసారి ఆదిలాబాద్ జిల్లాకు వస్తానన్నారు.

**మేము పాలకులం కాదు సేవకులం.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..**

రాష్ట్రంలో మేము పాలకులం కాదని సేవకులం మాత్రమే నేను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రి సభలో ఆయన మాట్లాడారు..పిప్రి నుంచి చేపట్టిన పాదయాత్రలో అన్ని సమస్యలను తెలుసుకున్నానని పాదయాత్రలో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకే సీఎం సూచన మేరకు ఈ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇది రాజకీయ సభ కాదని ఆనాటి ప్రజలతో మమేకమైనటువంటి అనుబంధం ఆత్మీయత కోసం ఈ సభ ఏర్పాటు చేశామని తెలిపారు. రూ.1238 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగిందన్నారు. హామీలు నెరవేర్చడమే నిజమైన ప్రజా పాలన అన్నారు. గతంలో నాయకులు ఇచ్చిన హామీలు మరిచిపోయారని, కానీ సీఎం రేవంత్ ప్రభుత్వంలో అన్ని హామీలు నెరవేరుస్తున్నామన్నారు. 99 శాతం గ్యారెటీలను అమలు చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కోటి మందిని కోటీశ్వర్లను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఇందిరమ్మ భరోసా,ఇందిరమ్మ బీమా పథకం అమలు చేస్తున్నామన్నారు.ఈ రాష్ట్రంలో పుట్టడం, పెరగడం అదృష్టంగా భావించేలా సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో ఏ విద్యార్థి కూడా ఖాళీ కడుపుతో పాఠాలు చదువుకొవద్దనే ఉద్దేశ్యంతో అల్పాహారం,మధ్యాహ్న భోజనం చేపట్టామన్నారు. ప్రజల చేత పాలించబడే ప్రభుత్వమన్నారు.తెలంగాణలో పుట్టడం అదృష్టంగా భావించేలా చేస్తామన్నారు.

**ప్రజల కలలు నెరవేర్చేలా ప్రభుత్వం కృషి : ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు**

అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గత 10 ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ చేయని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం ఆదిలాబాద్ లో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్య,ఉపాధి రంగంలో అభివృద్ధి చేసేందుకు వచ్చే 8 ఏళ్లలో ప్రజల కలలు నెరవేర్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుతం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు.కేస్లాపూర్ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నామన్నారు.త్వరలో విమానాశ్రయం పనులు కూడా ప్రారంభిస్తామన్నారు.

వచ్చే ఎన్నికల్లో 100 పైన సీట్లు సాధిస్తాం : టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

వచ్చే ఎన్నికల్లో 100 పైన సీట్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.ఆనాడు ఇక్కడ పాదయాత్ర చేపట్టి ప్రజల గోడు విన్న భట్టివిక్రమార్కకు అభినందనలు తెలిపారు. ప్రజల అవసరాలు గుర్తించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటే కమిట్మెంట్ పార్టీ అని రాబోయే ఎన్నికల్లో వంద సీట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి..: బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.సీఎం అంటే రాష్ట్రానికి తండ్రి లాంటివాడని మా నియోజవర్గ సమస్యలు తీర్చాలని అన్నారు.బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా చేయాలని,సాగు నీటి సమస్యలను పరిష్కరించాలన్నారు.అదేవిధంగా భీంపూర్ మండలం జందాపూర్ కరంజి రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు.మండల కార్యాలయాలు శిథిలావస్థకు చేరాయని కొత్త భవనాలు కేటాయించాలన్నారు.బోథ్ లో డిగ్రీ కళాశాల,మినీ స్టేడియం మంజూరు చేయాలని కోరారు.టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని,2000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు.



